


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 18 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 7


## పోటెత్తిన జనం..

# హోరెత్తిన పెద్దగట్టు





### ఘనంగా బోనాలు, మొక్కుల సమర్పణ

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** శ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరకు రెండవ రోజు సోమవారం భక్తులు పోటెత్తారు. లక్షలాది మంది భక్తులు లింగా... ఓ లింగా.. అంటూ శివనామ స్మరణతో భక్తులు చేసిన నినాదాలతో పెద్దగట్టు హోరెత్తింది. గజ్జెల లాగులు ధరించి... కాళ్ళకు గజ్జెలు కట్టుకొని వీరచందును భుజాన వేసుకొని వీరడోలు మోగిస్తూ భక్తులు చేసిన సందడి అంతా ఇంత కాదు. భూమి అదిరేలా... దిక్కులు పిక్కటిల్లేలా లింగా... ఓ లింగా... అంటూ చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుండి మొదలైన గంపల ప్రదర్శన సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగింది. అనంతరం భక్తులు గట్టుపై ఉన్న శ్రీ లింగమంతులస్వామి శాఖహారి కావడంతో చౌడమ్మ తల్లికి బోనాలు చెల్లించి మేకలు, గొర్రెపోతులు, కోళ్లను బలి ఇచ్చి, తలనీలాలు సమర్పించి మొక్కులను చెల్లించారు. దీంతో పెద్దగట్టు జంతుబలితో ఒక్కసారిగా రక్తం ఎరులై పారి ఎరుపెక్కింది. భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సంతానం లేని మహిళలు దేవస్థానం చుట్టూ తడిబట్టలతో పానసారాలు పండి తమ కొరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. గట్టుపై బండమీద జాగిలాకు ప్రసాదం పోసి గొల్లలు తిన్నారు.

**కట్టుదిట్టమైన చర్యలు**

స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ వారు గట్టు పరిసర ప్రాంతాల్లో 2వేల మందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 60 నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి ప్రతిక్షణం ఏం జరుగుతుందో జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్ పర్యవేక్షించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు అస్వస్థతకు గురైన భక్తులకు ప్రథమ చికిత్స అందించేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి సేవలందించారు. అగ్నిమాపక సిబ్బంది తమ వాహనాలను జాతర వద్ద సిద్ధంగా ఉంచారు. దేవాదాయ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది నిరంతరం గట్టు పైన, పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం తొలగింపు పనులు చేపట్టారు. గట్టుపై ఉన్న జంతుబలితో ఉన్న రక్తపు మరకలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. టిజిఆర్‌టిసి సూర్యాపేట డిపో నుండి జాతరకు 60 ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపి భక్తులను చేరవేసింది. పోలీసులు 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపును కొనసాగించారు.







## ఘనంగా లింగమంతుల స్వామి జాతర

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల కోదాడ చెరువు గుట్టపై లింగమంతుల స్వామి జాతరను కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ప్రాంగణంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జంతు భలితో బోనాలు సమర్పించి, మేకలను, గొర్రెపోతులను జంతుబలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని గాంధీనగర్ 34వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉబ్బపల్లి వెంకమ్మ భర్త సీనియర్ నాయకులు ఉబ్బపల్లి సోములు (80) వృద్ధాప్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోములు నివాసానికి చేరుకోని సోములు మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ చిట్టిబాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు విద్యా, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కోరినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కోసం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించేవిధంగా చట్టబద్ధత చేయాన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బిసిలకు జనాభా దామాషా ప్రకారం పదువులు ఇవ్వాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ శ్రీనివాస్, బూర శ్రీనివాస్, గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యానికి బోనస్ డబ్బులు చెల్లించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ్మరకు చెందిన పలువురు రైతులు, రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన పంటకు ప్రభుత్వం బోనస్ డబ్బులు ఇస్తామని ప్రకటించడంతో పాటు తామంతా సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని నేటికి రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని సతీష్, కనగాల పూర్ణచందర్‌రావు, మాతంగి ప్రసాద్, మందారపు వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీను, దంతాల గోపి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ నీరు లీకేజీ ... పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపల్ పట్టణంలోని ప్రధాన రహదారిని ఇటీవల కాలంలో సిసి రోడ్డ నిర్మాణంలతో నాలుగు వరుసల రహదారిగా విస్తరించారు. రోడ్ నిర్మాణం చేపట్టేటప్పుడు సిసిరోడ్ అడుగులో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ జరుగడంతో లీకేజీ మరమ్మతులను తూతూ మంత్రంగా చేపట్టి రోడ్ వేశారు. అట్టి లీకేజీ వద్దనే మళ్లీ మరోసారి లీకేజీ కావడంతో మిషన్ భగీరథ నీరు రోడ్ పై వృధాగా పోవడమే కాకుండా నీరు రంగు మారి కలుషితమైన నీరు వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మరమ్మతు పనులను మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా, సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకుండా నిర్యక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే లీకేజీ అయిన పైప్‌లైన్ మరమ్మతులను చేపట్టి ప్రజలకు సురక్షితమైన మిషన్ భగీరథ మంచినీటిని అందించాలని మున్సిపల్ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# మార్చి 9న తిరుమలనాథుని కళ్యాణం



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం మార్చి 9వ తేదీన నిర్వహించాలని ఆలయ కమిటి, బ్రాహ్మణోత్తములు నిర్ణయించారు. ఆలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఓర్సు రాజు, బ్రాహ్మణులు, గ్రామానికి చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో ఉత్సవ తేదీలను నిర్ణయించి ప్రకటించారు. మార్చి 8న ఫలహార బండ్లు, 9న కళ్యాణం, 10న రథోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున జాతర కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి జలందర్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు గణేష్ మాదిగ, పొట్లపల్లి చిన్నస్వామి, ఏర్పుల గణేష్, ముద్దసాని రమణారెడ్డి, కంచర్ల గౌతంరెడ్డి, నీలకంఠం లింగస్వామి, మాచర్ల యాదగిరి, ఓర్సు శ్రీను, నూతి వెంకటేశం, ఏదుల రఘుపతిరెడ్డి, ఏర్పుల నర్సింహ్మా, ఆవుల జానయ్య, బండారు వెంకన్న, ఏదుళ్ళ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సెయింట్‌జాన్స్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా పాత్రలు ధరించి వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలని సూచించారు. విద్య విలువైన సంపద అని ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోని ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్సులు ఆపాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** చౌల్లరామారం అడ్డగూడూరు ఎక్స్‌రోడ్డు ఆర్‌టిసి బస్సులు ఆపాలని ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారి పనులలో భాగంగా చౌల్లరామారం స్టేజీ నుండి అడ్డగూడూరు ఎక్స్‌రోడ్డు వరకు సర్వీసు రోడ్డు ఇరువైపులా బారీకేడ్‌లు ఏర్పాటు చేశారు. అడ్డగూడూరు ఎక్స్‌రోడ్డు వద్ద ఆపకుండా చౌల్లరామారం స్టేజీ వద్ద బస్సులు ఆపడంతో ప్రయాణికులు నడుచుకుంటూ బారీకేడ్‌ల చుట్టూ నడవాల్సివస్తోంది. లగేజీ, పిల్లలతో నడుచుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. చౌల్లరామారం అడ్డగూడూరు ఎక్స్‌రోడ్డు సర్వీసు రోడ్డు వద్ద ప్రతి బస్సు ఆపే విధంగా సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాపక్షం/చివ్వెంల:** విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకొని సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళా బృందంతో షీటీమ్, సైబర్ నేరాలపై మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు తమ బ్యాంక్ ఖాతా, ఎటిఎం, ఓటిపి వంటి వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆకర్షణీయమైన మెసెజ్‌లతో తమ చరవాణికి వచ్చే బ్లూ లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930, వేదింపులపై 100కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ నాగలక్ష్మి, కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, క్రిష్ణ, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణన, ఎస్‌సి వర్గీకరణలో మంత్రి ఉత్తమ్ పాత్ర కీలకం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన, ఎస్‌సి వర్గీకరణను విజయవంతం చేయడంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, కెబినేట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్‌సి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందన్నారు. కృష్ణ జిల్లాలో నిరక వాటతో పాటు తెలంగాణకు రావాల్సిన నీటి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. కోదాడ, హుజూర్ నియోజకవర్గాలతో పాటు జిల్లా అభివృద్ధికి మంత్రి, ఎమ్మెల్యే పద్మవతిలు ఎంతో శ్రమిస్తున్నారన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల:** మునగాల గ్రామానికి చెందిన జర్నలిస్టు చిలంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం హరి మిత్రమండలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. సోమవారం హరికిషన్ పుట్టినరోజు సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర ఆనాధ వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, కాసర్ల రంగన్న, నల్లపాటి నాగరాజు, చీకటి శ్రీను, నల్లపాటి శంకర్, లింగపల్లి నాగబాబు, ఎస్‌కె సైదా, నాగేశ్వరరావు, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రకుమార్ సేవలు చిరస్మరణీయం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి తాండ్రకుమార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. తాండ్రకుమార్ 3వ వర్ధంతిని పురస్కరించుకోని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మట్టయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు చెందిన నిరుపేదల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని ఉద్యమాలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంసీపీయు జిల్లా కార్యదర్శి సైదమ్మ, సహాయ కార్యదర్శి కాశీ, నాయకులు భరత్, కిరణ్, జ్యోతి, కార్తీక్, సందీప్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తుర్కపల్లి మండల ఆంధ్రప్రభ విలేఖరి, చిన్న లక్ష్మ పురం గ్రామస్థుడైన పులిగిల్ల స్వామిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. ఈ సందర్భంగా స్వామి కి జరిగిన ప్రమాదంపై ఆరా తీసి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కాగా స్థానిక ప్రజాప్రతినిధులు, మండల విలేకరులు స్వామిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## లక్ష్మమ్మ మృతి బాధాకరం




**ప్రజాపక్షం/చింతపల్లి:** మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగిళ్ళ బాలయ్య మాతృమూర్తి నాగిళ్ళ లక్ష్మమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మమ్మ మృతదేహానికి కంకణాల వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట దండేటికర్ ప్రసాద్, దండేటికర్ మోహన్, ఆరెకంటి రాధాకృష్ణ, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి రామస్వామి, ఆరెకంటి మురళీ, ఏర్పుల జంగయ్య, పోలే చిన్న, కాశయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

**ప్రజాపక్షం/చందంపేట** : ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం మండల పరిధిలోని పోలేపల్లి గేటు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరగాళ్ళు ఫోన్ల ద్వారా సమాచారం సేకరించి అకౌంట్లలో డబ్బులను డ్రా చేసుకుంటున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియని నెంబర్ల నుండి ఫోన్లు కాని మెసేజ్‌లు చేసి మీ బ్యాంక్ సమాచారం కావాలని అడిగితే స్పందించకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సతీష్ సూచించారు.

## షాట్ సర్క్యూట్‌తో ఇళ్ళు దగ్ధం

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండంలోని చిత్రియాల గ్రామంలో హై ఓల్టేజి కరెంట్ రావడంతో బందెల వెంకటయ్య ఇంట్లో షాట్ సర్క్యూట్ అయ్యి ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. షాట్ సర్క్యూట్ అయిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని, సుమారు రూ. 50లకు పైగా ఆస్థినష్టం జరిగిందని తెలిపారు. కరెంట్ హై ఓల్టేజి సమస్యపై విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని తక్షణమే అధికారులు స్పందించి గ్రామంలో కొత్త లైన్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం విడుదల చేసే వరకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు చేస్తదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ 7వ మహాసభలు మండల కేంద్రంలోని క్రాంతి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు మేనీఫెస్టోలో పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ మాదిరిగానే వ్యవహరిస్తుందని అన్నారు. ఈ మహాసభలలో దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి విద్యార్థులు హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఇద్దిరాములు, బుడిగె వెంకటేష్‌తో పాటు 17 మందిని ఏకగ్రీవంగా కమిటిని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, రాకేష్, జయ్‌చరణ్, యోగి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో సోమవారం జరిగి రైతు సంఘం మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం వానకాలం, యాసంగి రెండు కార్లకు రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా, అన్నం పెట్టే రైతన్నలకు వ్యతిరేకంగా ఉందని చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కందాల ప్రమీల, నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ్మా, అరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, నెలికంటి నర్సింహ్మా, మెట్టు నర్సింహ్మా, సురకంటి మోహన్‌రెడ్డి, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైన చరిత్ర విభాగ ప్రాజెక్ట్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశా(అటానమస్)కు చెందిన చరిత్ర విభాగం నుండి త్వరలో జరిగే రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు నలగొండ పట్టణంలో చారిత్రక ప్రదేశాలు అనే అంశం పైన ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన ఏకైక చరిత్ర విభాగం సబ్జెక్టు కావడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ చరిత్ర విభాగం బోధన సిబ్బందిని , ప్రాజెక్టుల పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పరిశోధన పరిణితిని పెంచుకోవాలని భవిష్యత్తులో చేయబోయే పరిశోధనలకు డిగ్రీ కళాశాలలోనే పునాది ఏర్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ మునిస్వామి ,చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ భట్టు కెరీటం నర్సింగ్ కోటయ్య , ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశం పాల్గొన్నారు.

## జగదీష్‌ను పరామర్శించిన అయోధ్యరెడ్డి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బొల్లారం జగదీష్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా నాగారంలోని కీర్తి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న తన స్వంత గ్రామస్థుడైన బొల్లారం జగదీష్‌ను సీఎం రేవంత్ రెడ్డి సిపి ఆర్వో బోరెడ్డి అయోధ్య రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితని డాక్టర్లను అడిగి తెలుసుకుని జగదీష్‌కు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి రామారావు, బండారి శ్రీను, బండారి రవి తదితరులు ఉన్నారు.





## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో ఇటీవల మరణించిన గడ్డమీద నర్సయ్య, మిరాల లక్ష్మమ్మల కుటుంబాలకు సోమవారం ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పాండరీ, గ్రామశాఖ అధ్యక్షుడు మెగులాల్, నాయకులు బిక్షం,కుమార్, సత్యనారాయణ, కొండల్‌రెడ్డి, వేణుగోపాల్, అశోక్, రవి, బలరాం, మధు, నవీన్, నగేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మున్సిపల్ ఛైర్మన్, కనకదుర్గ దేవాలయ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ అన్నారు. కనకదుర్గ దేవాలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భార్గవ్, నాగలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత 108 కలషాలు,పంచామృతంతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు, దాతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నెగుండ్ల రంగయ్య, అల్లాని రమేష్, గోళ్ల రామ్‌శేఖర్, ఏచూరి నాగేశ్వర్‌రావు, శంకర్, రేపాల లక్ష్మీ కాంతం, సుధాకర్, మట్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## భారీ అగ్ని ప్రమాదం



**ప్రజాపక్షం/ తిరుమలగిరి:** తిరుమలగిరి మండలంలోని నెల్లికలు గ్రామ రెవెన్యూ శివారులో మూల తండా, చెంచువాని తండా మధ్య గల అటవీ ప్రాంతం సుమారు 60,70 ఎకరాల్లో అగ్ని ఆహుతైంది. ఈ విషయాన్ని ఫారెస్టుకు చుట్టూ ఉన్న గ్రామస్తులు తెలుసుకొని ఆఫీసర్లకు చేరవేశారు. కొన్ని గంటల వరకు అదుపులోకి రాని మంటలు, ఫైర్ అధికారులు ఫైర్ ఇంజన్ సహాయం తో మంటలను అదుపులోకి తెచ్చారు. చుట్టూ ఉన్న పల్లెల వారు భయాందోళనకు గురయ్యారు. రానున్న వేసవిలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఫారెస్ట్ అధికారులకు విన్నవించారు. అప్పటికే కాలి బూడిదైనా భారీ వృక్షాలు, ఒకపక్క మేతకు వచ్చిన గోవులు చెల్లాచెదురయినాయని సంఘటన స్థలంలో ఉన్న గ్రామస్తులు అన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్ట్రిక్ ఫోరం టిఎన్‌జివోఎస్ టేబుల్ క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సరస్వతి, జాయింట్ సెక్రటరీ డాకునాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో బాలరాజురెడ్డి చే ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు ధన్‌సింగ్, వెంకటయ్య, నర్సింహులు, కృష్ణ, సురేష్, సైదులు, కోటేష్, శిరీష, గిరిజ, పుష్ప, అనిత, శోభ, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులగణనను సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన సర్వేను చేయించుకొని వాళ్లు ఉంటే కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో సర్వే చేయించుకోవాలని మండల పరిషత్ కార్యాలయ అధికారులు వెల్లడించారు. గ్రామ పంచాయతీలలో 100శాతం సర్వే పూర్తి చేయుటకు ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. 16వ నుండి 28వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో కులగణన సర్వే పూర్తి చేయించుకోవాలని కోరారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, పైయిడిమర్రి సత్యబాబు, మామిడి రామారావు, అల్వాల వెంకట్, షేక్ సాధిక్, సంపెట ఉపేందర్, కనగాల శ్రీధర్, దొంగరి శ్రీనివాస్, కలకొండ గోపయ్య, చీమ శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్, సొంపంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పట్టణంలోని 4వ వార్డు కాశీంపేట బేతెస్థ చర్చిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గం హెబ్సిబా, నకిరేకంటి యోహాను, గోపాల దాసు ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, మత్తయి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి, రోగులకు ఉచితంగా పండ్లను పంపిణీ చేశారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సంద ర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మోటకొండూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బలి యాదిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు యండి బురాన్, దిలాల్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి గణేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహంచుకున్నారు. పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న తో కలిసి కేక్‌ను కట్‌చేశారు. అనంతరం చండూరు పిహెచ్‌సిలో రోగులను పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న, బొడ్డు సతీష్ గౌడ్ , మాదగోని వెంకటేశం , నకిరెకంటి లింగస్వామి, ఇరిగి గరునాథం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కనకదుర్గ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, పట్టణ శాఖ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు జిట్ట బొందయ్య, కన్నెబోయిన శ్రీశైలం, ఆగు అశోక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనుభావుడు కెసిఆర్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోర్తాల వెంకటరెడ్డి, కొత్తమది వెంకటరెడ్డి, పోల్నేడి శ్రీనివాసరావు, పోతంశెట్టి శ్రీనివాసరావు, రోషిరెడ్డి, కొండాచారి, ఉసిరియాల వెంకట్, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** స్వరాష్ట్ర సాధకులు, రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత, తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, కారనజన్ముడు మాజీ సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం డిండి పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణి చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పున్న లింగమయ్య, తండు చంద్రయ్య, తిరుపతయ్య, సురేష్, జైపాల్, రషీద్, బాసిద్, రేణయ్య, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం సింగరాజుపల్లి గ్రామంలో చెట్లు నాటి కేక్ కట్ చేసి కేసీఆర్‌కు గ్రామప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్‌రావు, గ్రామ ప్రజలు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకులు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు జర్పుల లోక్యానాయక్, మోహన్‌కృష్ణ, మాజీ ఎంపిటిసి సునిత, బాలవర్ధిరాజు, రమేష్, శివ, శ్రీశైలం, సైదులు, సత్యనారాయణ, గోవర్ధన్, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు, రైబస మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, యువజన అధ్యక్షుడు తులసిరాం, రమావత్ దీప్‌లాల్, రావుల వెంకటయ్య, దాచేపల్లి నరేందర్, ముడిగె శేఖర్‌యాదవ్, అలుగుల సైదిరెడ్డి, సత్యనారాయణ, పెద్దిశెట్టి సత్యం, గోవింద్, హరికృష్ణ, రమేష్, తోటపల్లి శ్రీను, పాండు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** బెస్ట్ సేవా సోసైటి ఆద్వర్యంలో తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు డాక్టర్ కాచం సత్యనారాయణ జన్మదిన వేడుకలు చందనపల్లి లో గల శ్రీ సేవా చారిటేబుల్ ట్రస్ట్ వృద్దుల ఆశ్రమం లో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో గల వృద్దులకు బోజనం తో పాటు దుప్పట్లు పంపిణి చేశారు.

**ప్రజా పక్షం/ హాలియా:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను హాలియాలో ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని సోమవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నల్గొండ సుధాకర్, వడ్డే సతీష్ రెడ్డి, సురభి రాంబాబు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామెర్ల జానయ్య,



పిడిగం నాగయ్య, చాపల సైదులు, తాటి సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు



నల్లగొండ





దేవరకొండ



గుండాల



నందికొండ



తిరుమలగిరిసాగర్



నార్కట్‌పల్లి



పెద్దఅడిశర్లపల్లి

# బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో వేగంగా పరిశీలన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సోమవారం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు, సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా మోసపోయిన బాధితుల సమస్యలను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ రోజు ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన నలుగురు బాధితులు నేరుగా పిర్యాదు మరియు ఆరుగురు బాధితులు ఫోన్ కాల్ ద్వారా వారి సమస్యలు తెలియజేయడం జరిగింది.ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930 సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.



# నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ :** రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు ,ఎంపిడిఓలు, ఏపిఓలు, ఎంసిఓలతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నర్సరీల పెంపకంలో చివరిగా నిలిచిన మండలాల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షిస్తూ నర్సరీల పెంపకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి నర్సరీల పెంపకం పై మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జనవరి 26 న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన 31 గ్రామపంచాయతీల మాదిరిగానే, తక్కిన గ్రామాలలో జాబితాల పరిశీలనను ఈనెల 20 లోపు పూర్తి చేయాలని చెప్పారు. ఎంపిడిఓలు, ఎంఎస్ఓ లు ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన, గ్రౌండింగ్ ,తదితర అంశాలను సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయిలో తీసుకున్న నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని తెలిపారు. జనవరి 26 న ప్రారంభించిన 31 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శిలు,మేస్త్రీలకు లకు ఇదివరకే వెరిఫికేషన్ గురించి తెలియజేయడం జరిగిందని, అలాగే తక్కిన గ్రామాలలో జాబితా పరిశీలన ఉండాలని అన్నారు. అర్హుల జాబితా పరిశీలనలో ఎట్టి పరిస్థితులలో తప్పు చేయవద్దని ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ,ఆర్డీవోలు, ఎంపిడిఓలు మండలాల ప్రత్యేక అధికారులు, ఏపిఓ, ఎంసీఓలు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కిట్టు అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూరు :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతారావు ఆదేశాలతో మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్ పూర్‌లో( 7) ఏడు నెలల గర్భవతి కునూరి ప్రవల్లిక, గుర్రాల వైష్ణవిలను మోటకొండూర్ తహసిల్దార్ నాగ దివ్య, ఎంపిడిఓ ఇందిరల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వాళ్ల ఇండ్ల వద్ద కలిసి పౌష్టికాహార కిట్టు అందజేశారు. గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్‌లు, ఆశా వర్కర్లు, పిహెచ్‌సి సిబ్బందిపాల్గొన్నారు.



# ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలో గల బంగారిగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రారంభించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలను పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఊట్కూరి సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ బంగారిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు అరుదుగా నిర్వహిస్తారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బంగారిగడ్డ పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బంగారిగడ్డ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమమైన ఫలితాలను సాధిస్తున్నారని రానున్న రోజులలో బంగారిగడ్డ పాఠశాలను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చికుళ్ల రామలింగయ్య , మాదగోని వెంకటేశ్వర్లు, బంగారిగడ్డ మాజీ సర్పంచ్ పల్లె వెంకటయ్య, మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం , సరస్వతి , ఇడికూడ శ్రీనాథ్ , బకరం యాదమ్మ, ఇరిగి రాములమ్మ, ఉపాధ్యాయులు , గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేకు, గ్రామ యువకులు, ఆలయ నిర్వహుకులు, డప్పులు, డోళ్ల, శివసత్తులషిగాలతో ఘనస్వాగతం పలికారు. ఆయనతో పాటు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, నాయకులు చాడ భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, రాజారాం నాయక్, దేవరుప్పుల ఐలయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, ఆకుల శేఖర్, సముద్రాల వెంకష్, పాముల రాజు పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికాలో 'నేరడ' రచయిత పుస్తకావిష్కరణ



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన రచయిత రాపోలు సీతారామరాజు అనువదించిన 'స్వేచ్ఛ కోసం సుధీర్ఘ ప్రయాణం' పుస్తకాన్ని దక్షిణాఫ్రికా దేశంలో ఆవిష్కరించారు. ఉద్యోగ రిత్యా దక్షిణాఫ్రికాలో స్థిరపడిన సీతారామరాజు దక్షిణాఫ్రికా దేశ నాయకులు నెల్సన్ మండేలా ఆత్మకథను 'స్వేచ్ఛ కోసం సుధీర్ఘ ప్రయాణం' పేరుతో తెలుగులో అనువదించడం జరిగింది. ఈ పుస్తకాన్ని ఆ దేశ సమయం ప్రకారం ఆదివారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో పుస్తకాన్ని పలువురు ప్రవాస భారతీయుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన లింగా గౌతమ్, ఎలిగేటి వేణు, తాళ్ళూరి శ్రీనివాస్, సున్నా ప్రేమ్, గుర్రాల నాగరాజులు మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో సాహిత్య వేదికలు తెలుగు రచనలను వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. చిట్యాల మండలానికి చెందిన వ్యక్తి విదేశంలో రాణిస్తుండటం పట్ల మండలానికి చెందిన ప్రముఖ కవులు డాక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవిందర్‌రెడ్డి, సాగర్ల సత్తయ్య, పెరుమాళ్ళ ఆనంద్ తదితరులు హర్షం వ్యక్తం చేసి రచయితకు అభినందనలు తెలియజేశారు.

## పాల జతల ఎండ్ల పందేలు ప్రారంభం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో లింగమంతుల స్వామి జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎండ్ల పందెలను పోరస్ జిఎం అనిల్‌బాబు, ప్రసాద్‌రెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగా ఓ లింగా అంటూ భక్తులు శివనామస్మరణతో జాతరకు పోటేత్తారు. ఎండ్ల పందెలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధకృష్ణ, మందలపు అనంతరాములు, యరమాల బెంజిమెన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతికుమార్, నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# పెద్దగట్టు జాతర దృశ్యమాలిక



























